TGTEL/26/A0372

మన మహాతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : డాక్టర్. ప్రకాష్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 101 శనివారం, మే 09, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

దేశంలోని గొప్ప పరిశ్రమలన్నీ కొడంగల్‌కు తీసుకొస్తున్నాం

- కొడంగల్‌లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- కొడంగల్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భూమిపూజ
- కొడంగల్‌లో రాజకీయాలు పక్కనపెట్టి పని చేద్దామని పిలుపు

కొడంగల్: దేశంలోనే గొప్ప ఆగమ శాస్త్ర సలహాదారులు సుందరవరదాచార్యులని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. సుందరవరదాచార్యులు పేరును కొడంగల్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏదో ఒక ప్రాంగణానికి పెడతామని వెల్లడించారు. తన సొంత నియోజకవర్గంలో పర్యటించిన రేవంత్ రెడ్డి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కొడంగల్‌లో రూ.110 కోట్లతో పునర్నిర్మాణం చేయనున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఆయన భూమి పూజ చేశారు.అన్ని విధాలా కొడంగల్ అభివృద్ధి : రాష్ట్రం గర్వించదగిన గొప్ప కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించామని రేవంత్ రెడ్డి తెలిపారు. కొడంగల్ నియోజకవర్గానికి ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని గుర్తు చేశారు. కొడంగల్ సమస్యల పరిష్కారం కోసం అందరినీ యాచించే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు ముఖ్యమంత్రి పదవి దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.లగచర్లను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం : విద్య, వైద్యం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పేదలకు ఇస్తున్నామని సీఎం గుర్తు చేశారు. రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, కృష్ణా నదీ జలాలతో కొండగల్ భూములు తడవాలని పేర్కొన్నారు. కృష్ణా జలాలు వచ్చే వరకూ మంత్రి దామోదర, శ్రీహరిని నిద్ర పోనీయొద్దని సూచించారు. కొడంగల్‌లో వచ్చిన మార్పులు ప్రజలు గమనించాలని కోరారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గణులు ఉన్నాయని, లగచర్లను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని గుర్తు చేశారు. నాడు రాష్ట్రం నలుదిక్కులకు వెళ్లి చదువుకునే వాళ్లమని, నేడు రాష్ట్రం నలుదిక్కుల నుంచి కొడంగల్‌కు వచ్చి చదువుకుంటున్నారని కొనియాడారు.పేదల సమస్యలు పరిష్కరించేలా కృషి : 2034 వరకూ కొడంగల్‌లో రాజకీయాలు పక్కనపెట్టి పని చేద్దామని నాయకులకు, ప్రజలకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశానికే మోడల్‌గా కొడంగల్‌ను తీర్చిదిద్దుతున్నామని, కోస్గీ నుంచి శంషాబాద్‌కు 300 ఫీట్ల రోడ్ వేసుకుంటున్నామని తెలిపారు. దేశంలో గొప్ప పరిశ్రమలు కొడంగల్‌లో పెట్టే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో పనులు ఏం కావాలో విచారణ చేయాలని, మండలానికి ఒక కమిటీ చొప్పున వేసుకోవాలని సూచించారు. కమిటీలు గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలని, పేదల సమస్యలు పరిష్కరించేలా అందరూ కృషి చేయాలని వెల్లడించారు."కొడంగల్ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నాం. విద్య, వైద్యం, కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను పేదలకు ఇస్తున్నాం. రాష్ట్రంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. కృష్ణా నదీ జలాలతో కొండగల్ భూములు తడవాలి. కృష్ణా జలాలు వచ్చే వరకూ మంత్రి దామోదర, శ్రీహరిని నిద్ర పోనీయొద్దు. కొడంగల్‌లో వచ్చిన మార్పులు ప్రజలు గమనించాలి. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గణులు ఉన్నాయి. లగచర్లను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. నాడు రాష్ట్రం నలుదిక్కులకు వెళ్లి చదువుకునేవాళ్లం. నేడు రాష్ట్రం నలుదిక్కుల నుంచి కొడంగల్‌కు వచ్చి చదువుకుంటున్నారు. 2034 వరకూ కొడంగల్‌లో రాజకీయాలు పక్కకుపెట్టి పని చేద్దాం. దేశానికే మోడల్‌గా కొడంగల్‌ను తీర్చిదిద్దుతున్నాం" – రేవంత్ రెడ్డి, సీఎంపలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు : కొడంగల్‌లో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి సీఎం భూమిపూజ చేసిన రేవంత్ రెడ్డి, లగచర్లలో నిర్మించే 430 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దౌల్తాబాద్ వేంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గీలో వేణుగోపాల స్వామి ఆలయం, కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గీ ఆలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భూమిపూజలో మంత్రులు దామోదర రాజనరసింహ, శ్రీహరి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రధాని మోదీ పర్యటనతో తెలంగాణలో

బీజేపీ మరింత బలోపేతం

హైదరాబాద్, మే 08: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో కిషన్ రెడ్డి మాట్లాడుతూ. ఈ పన్నెండు ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి అందించిన సహకారంపై తాము ఎప్పుడు చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. హైదరాబాద్‌లో ప్రధాని మోదీ సభ తరువాత తెలంగాణలో మరింత బలోపేతం అవుతామని కేంద్ర మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమం కాదన్నారు. ఇది అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. రూ. 9 వేల కోట్ల అభివృద్ధి పనులకు మోదీ నేరుగా తెలంగాణలో శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. తెలంగాణఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల కంటే ముందే ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు అయిందని చెప్పారు. తమిళనాడులో రాజ్యాంగ బద్ధంగా ఏ ప్రభుత్వం అయినా ఏర్పాటు చేయవచ్చునన్నారు.

తుమ్మిడిహెట్టి బ్యారేజీ పూర్తి చేస్తాం

కౌటాల, మే 8 : తుమ్మడిహెట్టి బ్యారేజీ పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు, గనులు కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి అన్నారు. కౌటాల మండలం తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని శుక్రవారం నీటి పారుదలశాఖ అధికా రులతో కలిసి మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. బ్యారేజీ ఎత్తు, నిల్వ సామర్థ్యం, కాల్వల నిర్మాణం, ముంపు ప్రాంతాలు, అటవీ, పర్యావరణ అనుమతులు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ప్రాణహిత నదికి జలహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్కర ఘాట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడా రు. త్వరలోనే మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు చేపడుతామని చెప్పారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే రైతులకు తగిన పరిహారం చెల్లిస్తామని తెలిపారు. తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ప్రాజెక్టు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. అనంతరం మంత్రి వివేక్‌వెంకటస్వామి మాట్లా డుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కమీషన్ల కోసమే ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి కాళేశ్వరం వైపు మళ్లించారని ఆరోపించారు. కేసీఆర్ అర్ధరాత్రి ఆలోచనలతోనే రాష్ట్రానికి అన్యాయం జరిగిందని చెప్పారు. ప్రజలపై అప్పుల భారం మోపారని చెప్పారు. మహారాష్ట్రతో తుమ్మిడిహెట్టి ఒప్పందం చేసుకుని కాళేశ్వరం కట్టారని, పది వేల కోట్లు ఖర్చు చేసి దానిని మరో ఇరువై ఐదు వేల కోట్లతో పూర్తయ్యేదని అన్నారు. కానీ లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కడితే ఒక్క టీఎంసీ కూడా సరిగ్గా వాడలేదని తెలిపారు. ప్రాణ హిత ప్రాజెక్టుతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు ఇచ్చే అవకాశం ఉందన్నా రు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణంతో మహారా ష్ట్రకు ఎలాంటి నష్టం లేదని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోవాలని కోరారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాణహిత ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకునేలా తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని కోరారు. రైతులకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత నదిలో పూజలు చేసి బుద్ధ విహార్, అంబేద్కర్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. సుమారు గంటన్నర పాటు ప్రాణహిత పరివాహక ప్రాంతాల్లో మంత్రులు అధికారులతో సమాచారం సేకరించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే దండే విఠల్ మాట్లాడుతూ ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సస్యశ్యామలవుతుందన్నారు. గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశం ఉండడంతో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం

చెన్నై :తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటుపై అనిశ్చితి కొనసాగుతోంది. ఇవాళ సాయంత్రం మూడోసారి గవర్నర్‌ను కలిసిన విజయ్, ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరారు. అయితే, టీవీకే ప్రభుత్వ ఏర్పాటుపై గవర్నర్? గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు లోక్‌భవన్ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ఈ అంశంపై సందిగ్ధత నెలకొంది. కాగా, కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల మద్దతుతో టీవీకే బలం 116కు చేరింది. మరోవైపు, టీవీకేకు మద్దతుపై వీసీకే ఇప్పటి వరకు అధికారిక ప్రకటన చేయలేదు. తమిళనాడు అసెంబ్లీలో 234 సీట్లున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మేజిక్ ఫిగర్? 118 సాధించాల్సి ఉంటుంది.

ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు

పావలా వడ్డీకే రుణాలు

అమరావతి, మే 08: దేశ విదేశాల్లో ఉన్నత విద్యా భ్యాసానికి వెళ్లే విద్యార్థులకు పావలా వడ్డీకే విద్య రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్లను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశిం చారు. శుక్రవారం రాజధాని అమరావతిలో జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకా లపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల తోపాటు తల్లికి వందనం, సంక్షేమంపై అధికారులకు సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. అలాగే పథకాల అమలు, లబ్దిదారుల ఇంటిగ్రేషన్‌పై వారికి సీఎం దిశానిర్దేశం చేశారు.అన్నదాత సుఖీభవ, దీపం 2.0, స్త్రీ శక్తి, దివ్యాంగశక్తి పథకాలపై చర్చించారు. దీపం-2.0 పథకం కింద 1.08 కోట్ల మంది లబ్దిదారులు ఉన్నారని తెలిపారు. దీపం-2.0 పథకానికి ఇప్పటి వరకు రూ.3,504 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించా రు. స్త్రీ శక్తి కోసం ఏడాదికి రూ.1,940 కోట్ల ఖర్చు అవుతుందని చెప్పారు. తల్లికి వందనం కింద 67 లక్షల మందికి రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరిం చారు.ఏజెన్సీల్లో కాఫీ, పసుపు, కుంకుమపువ్వు సాగుకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు ప్రకటించారు. అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. జిల్లా కలెక్టర్‌ల సమావేశం గురువారం రాజధాని అమరావతి లో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశం సాయంత్రం ముగియనుంది.

ఎస్ఐఆర్‌తో రాష్ట్రంలో ఓట్లు

తొలగించేందుకు కుట్ర

హైదరాబాద్ : ఓటర్ల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో తెలంగాణలో ఓట్లు తొలగించాలని చూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపి ంచారు. ఇతర రాష్ట్రా ల్లో జరిగిన విధంగా తెలంగాణలో జరగనీ యవద్దని, అందరూ కలిసి కట్టుగా ఎదుర్కో వాలని మైనారిటీల కార్యక్రమం లో ముఖ్య మంత్రి పేర్కొన్నారు. హజ్ వెళ్తున్న బస్సుల కు సీఎం రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంబి, ంచారు. సంక్షేమం, ఉద్యోగాల్లో మైనా రిటీల వాటా వారికి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇరాన్, ఇరాక్ యుద్ధంతో పెరిగిన విమాన ఛార్జీల భారం హజ్ యాత్రికులపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోందన్నారు. గతేడాది హజ్?కు వెళ్లిన బస్సు ప్రమాదంలో 44 మంది మరణిస్తే మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇచ్చినట్లు ప్రస్తావించారు.ఈవీ ఆటోలుగా మార్చేందుకు సన్నాహాలు : ప్రస్తుతం వైట్ కాలర్ జాబ్స్ కంటే బ్లూ కాలర్ జాబ్స్‌కు డిమాండ్ ఎక్కువగా ఉందన్న సీఎం, అమెరికా ఉద్యోగావకాశాలు ఉన్నాయ న్నారు. అందుకే ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసి యువతకు నైపుణ్య శిక్షణ అంది స్తున్నామని సీఎం చెప్పారు. హైదరాబాద్‌లో చాలా మంది మైనారిటీలు ఆటోలు నడుపుతున్నారని, ఓఆర్ఆర్ లోపల ఉన్న అన్ని ఆటోలను ఉచితంగా ఈవీ ఆటోలుగా మార్చాలని నిర్ణయించినట్లు తెలిపారు. తమకు హిందూ, ముస్లిం బేధాభిప్రాయం లేదని, హిందూ, ముస్లిం భాయీభాయీ అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి అజారుద్దీన్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

హైదరాబాద్ : టీఆర్ఎస్ నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేసిన ఆమె.. భారీగా ఖర్చు చేసినా రైతులకు పూర్తిస్థాయిలో నీళ్లు ఇవ్వలేకపోయారని అన్నారు. రిజర్వాయర్లు నిర్మించడం మాత్రమే సరిపోదని, నీళ్లు పొలాల వరకు చేరాలంటే కాలువలు కూడా నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా రైతులకు ఆశించిన ప్రయోజనం కలగలేదని విమర్శించారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆ ప్రాంతానికి తగిన న్యాయం జరగలేదని ఆరోపించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్‌కు 12 సీట్లు ఇచ్చినా అభివృద్ధి పనులు కనిపించలేదని అన్నారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ప్రకటించాలని ప్రధాని మోదీని డిమాండ్ చేశారు. అలాగే జనగణనలో కులగణన నిర్వహించాలని, రాష్ట్రం పంపిన బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరారు.కృష్ణా నది తెలంగాణలో ప్రవహిస్తున్నప్పటికీ ఆ నీళ్లు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ అభివృద్ధిపైనే కాకుండా రాష్ట్రం మొత్తం అభివృద్ధి బాధ్యత తీసుకోవాలని అన్నారు. తెలంగాణ తెలంగాణ నీటి హక్కులను కాపాడే ందుకే తెలంగాణ రక్షణ సేన ఏర్పడిందని పేర్కొన్న కవిత.. త్వరలో మరో నీటి ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఆ ఉద్యమానికి లక్ష్మీదేవిపల్లి వేదిక కావడం గర్వంగా ఉందని చెప్పారు. ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ఉన్నది

బీజేపీ ప్రభుత్వాలే

బెంగాల్:బెంగాల్‌లో ప్రధాని మోదీ నేతృత్వంలో అసాధారణ విజయం సాధించామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు బీజేపీ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయని చెప్పారు. బంగారు బెంగాల్ కోసం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. కమ్యూనిస్టుల హింసా వారసత్వాన్ని టీఎంసీ కొనసాగించిందన్నారు. టీఎంసీ హింసా రాజకీయాలకు బంగాల్ ప్రజలు చరమ గీతం పాడారని ప్రకటించారు.హింస, బెదిరింపుల ఘటనలు ఎన్నో జరిగినా, బంగాల్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని ఆయన కొనియాడారు. అయితే, బంగాల్ ఎన్నికల్లో విజయం చాలా ముఖ్యమైనదని, ఈ భారీ మెజారిటీతో తమ బాధ్యత మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. బంగాల్‌లో బీజేపీ శాసనసభ పక్ష నాయకుడిగా సువేందు అధికారి ఎన్నికైన నేపథ్యంలో షా ఈ మేర వ్యాఖ్యానించారు."ముందుగా నేను బంగాల్ ప్రజలకు నా కృతజ్ఞతలు తెలి యజే యాలనుకుంటున్నాను. కమ్యూనిస్ట్ యుగం నుంచి ఇక్కడ నెలకొన్న వాతావరణం మమత పాల నలో మరింత భయానకంగా మారింది. అటువంటి పరిస్థితుల్లో ఓటు వేయడం దాదాపు అసా ధ్యం గా మారింది. వందలాది హింసాత్మక, క్రూరమైన ఘటనలు జరిగినప్పటికీ, బంగాల్ ప్రజలు బీజేపీ, మోదీపై నమ్మకం భారీ విజయాన్ని అందించారు. అందుకు నేను కృతజ్ఞుడను."

గుండ్ల సింగారం నుండి కొండగట్టు పాదయాత్రగా బయలుదేరిన ఆంజనేయ భక్తులు క్షేమంగా జాగ్రత్తగా వెళ్లి రావాలని కోరుకుంటున్నా మాజీ కార్పోరేటర్ రవి నాయక్.

హనుమకొండ జిల్లా మే 8 న్యూస్

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం నుండి శ్రీ ఆంజనేయ స్వామి మాల వేసుకున్న ఆంజనేయ భక్తులు గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ నుండి పాదయాత్రగా బయలుదేరిన సందర్భంగా రెండోవ డివిజన్ మాజీ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ పాదయాత్రగా వెళుతున్న భక్తులందరూ క్షేమంగా వెళ్లి జాగ్రత్తగా రావాలని ఆంజనేయ స్వామిని క్షేమంగా దర్శించుకుని రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఎలాంటి ఆటంకం లేకుండా తిరిగి రావాలని గుల్ల సింగారం గ్రామం నుండి వెళుతున్న ఆంజనేయ స్వామి మాల వేసుకున్న ప్రతి ఒక్కరూ క్షేమంగా దర్శనం ముగించుకొని రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న మాజీ కార్పొరేటర్ రవి నాయక్

జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై దిశా సమావేశంలో సమగ్ర సమీక్ష

- మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్‌లో జరిగిన దిశా సమావేశంలో సంక్షేమ, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులు, పర్యావరణ పరిరక్షణపై అధికారులకు ఎంపీ ఈటల రాజేందర్ కీలక సూచనలు చేశారు.
- యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలి



మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 8

మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీ ఈటల రాజేందర్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, జిల్లా అధికారులు, కేంద్ర శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఆసుపత్రుల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. 10 వేలకుపైగా జనాభా ఉన్న ప్రాంతాల్లో పీహెచ్సీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ పథకం ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో సమర్థవంతంగా అమలు కావాలని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన పేద కార్మికులకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణల ద్వారా ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.కార్మికులకు కనీస వేతనాలు అందేలా కార్మిక శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, స్వయం సహాయక సంఘాలు, బలహీన వర్గాలకు రుణాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సి ఎస్ ఆర్, డి ఎం ఎఫ్ నిధులను విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. చెరువుల సంరక్షణ, నగర వనాల అభివృద్ధి, రోడ్ల విస్తరణ, మంచి నీటి సరఫరా, విద్యుత్ మరమ్మతులు, ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత విద్య అమలు వంటి అంశాలపై కూడా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బిజ్వార్ లో కొనసాగుతున్న అంజన్న స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన మహోత్సవాలు.

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా ఊట్కూర్.మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలిసిన శ్రీ వ్యాస రాయల మహర్షిచే ప్రతిష్ఠించిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠాపనలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉదయం ఆలయ పూజారి నరసింహ చారి జోషి మరియు,ప్రకాష్ చారి జోషి,నాగరాజు చారి జోషి,వేణుగోపాల్ చారి జోషి మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ నిర్వాహకుడు విద్వాన్ కె. రాఘవేంద్ర చార్య ఉడిపి తేజవారమఠం వారిచే స్వామివారికి సర్వతోభద్ర దేవతా వాహనము,ప్రధాన దేవత హోమము,బింబశుద్ధి, పంచగవ్యాధివాసము, జలాధివాసము మహాన్న వనము చేశారు. సాయంత్రం సోడా శోపచార పూజ,నేద పారాయణం,ఆధ్యాత్మిక ప్రవచనం శయ్యాదివాసం,మహా మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించి ధ్వజస్తంభాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లంపల్లి ఆంజనేయులు,పెద్దలు చాకలి వెంకటప్ప,గుడిసె రాజప్ప,దొరోల్ల కృష్ణయ్య,సుధాకర్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్,మహేష్ గౌడ్,పోలీస్ హన్మిరెడ్డి,కుక్కలి వెంకటప్ప, గుడిసె శేఖర్ మరియు కమిటీ సభ్యులు జనార్దన్ గౌడ్,వాకిటి శివకుమార్,హెచ్ నరసింహ,అమీన్పూర్ భీమప్ప,వాకిటి శివకుమార్,నిమ్మకాయల హనుమంతు,దొరోల్ల బాలరాజ్ పోలీస్,సప్పటి ఆశప్ప,తిరుపతి,శీను, దరిమిది నాగరాజ్,లొట్టి వెంకటేష్ తో పాటు మాతృమూర్తులు అరుణ, వసుంధర,ఉమా, చైతన్య, సావిత్రమ్మ,హిమ,శశికళ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఆశా వర్కర్ల పెండింగ్ పారితోషకాలు వెంటనే చెల్లించాలి

- ఆశా వర్కర్ల పారితోషకాలు వెంటనే చెల్లించాలి : ఎం. రేవతి కళ్యాణి
- మార్చి, ఏప్రిల్, మే నెలల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్
- ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత, సంక్షేమ హామీలు అమలు చేయాలంటూ వినతి

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా కుషాయిగూడ మే 8 కుషాయిగూడ పీహెచ్సీ మెడికల్ అధికారికి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం. రేవతి కళ్యాణి మాట్లాడుతూ మార్చి, ఏప్రిల్, మే నెలల పారితోషకాలు ఇప్పటికీ చెల్లించకపోవడంతో ఆశా వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ.18 వేలుగా నిర్ణయించాలని, పనిభారం తగ్గించాలని, పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉప్పల్ దేవి ఏసీ కన్వర్షన్ హాల్ లో పోరిక జ్యోతి రాజు నాయక్ కుమార్తె ప్రీతి అల్లుడు గోపాల్ వివాహ మహోత్సవానికి హాజరైన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్, సర్పంచ్ అమ్మనాయక్





హైదరాబాద్ జిల్లా ఉప్పల్ మే 8 న్యూస్

ఉప్పల్ దేవి ఏసీ కన్వర్షన్ హాల్ లో పోరిక జ్యోతి రాజు నాయక్ కుమార్తె ప్రీతి అల్లుడు గోపాల్ వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ రాము నాయక్ తండ సర్పంచ్ అమ్మనాయక్, పోరిక జవహర్లాల్ నాయక్ , సరూప్ సింగ్, భూక్య రాజు నాయక్, బానోత్ రాజు నాయక్ టీచర్, కిషన్ నాయక్, ప్రొఫెసర్ రాజు నాయక్, కాంగ్రెస్ లీడర్ దేవన్ నాయక్, జర్నలిస్టు డాకు నాయక్, కౌన్సిలర్ రాజు నాయక్, లావుడియా రాజు నాయక్, రమేష్ నాయక్, గోపాల్ నాయక్, పోరిక వేణు, పోరిక రాజు, పోరిక అనిల్, భానోత్ పరశురాం నాయక్, బంధుమిత్రులు ల ముఖ్య నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగిం

ఆకాశవాణి..ప్రజావాణి.. కొత్తగూడెం రేడియో స్టేషన్

- 90ఏళ్ల ప్రస్థానంలో.. ప్రజాభిమానం..

మన మహతి న్యూస్ కొత్తగూడెం

ఆకాశవాణి 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా (1936-2026) భద్రాద్రి కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రం ఆధ్వర్యంలో '3కే రన్' నిర్వహించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 90 వసంతాల ఆకాశవాణి వార్షికోత్సవ వేడుకలు. (1936 -2026) వాయిస్ ఆఫ్ నేషన్ లో భాగంగా శుక్రవారం కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రం నుండి 3కే వాక్తాన్ నిర్వహించారు. వాక్తాన్ కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ టి.భరత్ తొలుత జెండా ఊపి ప్రారంభించారు. కొత్తగూడెం రేడియో స్టేషన్, 14 నంబర్ ఏరియా, రామవరం సెంటర్, నుండి తిరిగి 2టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా రేడియో స్టేషన్ వరకు సాగిన ఈ వాక్తాన్ కార్యక్రమంలో స్టేషన్ ప్రోగ్రాం హెడ్ కొలిపాక శంకర రావు పాల్గొని మాట్లాడారు. ఆకాశవాణి 90 వసంతాల ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు

గుడ్ మార్నింగ్ తిరువూరు కార్యక్రమం భాగంలో నాలుగో వార్డు తుకపల్లి ప్రాంతంలో పర్యటించి ప్రజా సమస్యలను ప్రత్యేకంగా తెలుసుకున్న

శాసనసభ్యులు కొలకపూడి శ్రీనివాసరావు!

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మే.9

గుడ్ మార్నింగ్ తిరువూరు కార్యక్రమంలో భాగంగా ఈరోజు తిరువూరు పట్టణం 4.వ వార్డు తోకపల్లి ప్రాంతంలో శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న శాసనసభ్యులు.ప్రజలతో ఆప్యాయంగా మమేకమైన ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వారి కుటుంబ పరిస్థితులు,తాగునీరు,డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు,పారిశుద్ధ్య సమస్యలు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఓర్పుతో విని ప్రతి సమస్యను నోట్ చేసుకుని సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా వార్డులో చాలా కాలంగా ఇబ్బందికరంగా మారిన డ్రైనేజీ వ్యవస్థను మరియు దెబ్బతిన్న రహదారులను స్వయంగా పరిశీలించిన శాసనసభ్యులు,ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తాత్కాలికంగా ఖచ్చా డ్రైనేజీ తవ్వకాలు చేపట్టి నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా వార్డుకు శాశ్వత పరిష్కారంగా నూతన సిమెంట్ రోడ్లు మరియు సమగ్ర డ్రైనేజీ నిర్మాణ పనులకు అవసరమైన ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేసి అన్ని అనుమతులు పూర్తి చేయాలని కమిషనర్ మనోజ్ కి సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి ఆలస్యం సహించబోమని స్పష్టం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వ సహకారంతో తిరువూరు పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ప్రతి వార్డులో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

వార్డు ప్రజలు కూడా ఎమ్మెల్యే ని కలిసి తమ సమస్యలను స్వయంగా వినడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే స్పందించడం పట్ల స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

రసాయన శాస్త్రంలో నమ్రతకు పీహెచ్.డీ..

సంగారెడ్డి, మే 08,మన మహతి న్యూస్ :
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఇ. నమ్రత డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'గది ఉష్ణోగ్రత వద్ద విష వాయు సంవేదక అనువర్తనాల కోసం టైటానియం డయాక్సైడ్ (ఆూ2)–డోప్ చేసిన లోహ–కర్బన చట్రాలు (మీఖీ) ఉత్పన్నాలు, పోర్ఫిరిన్ ఆధారిత మీఖీల సంశ్లేషణ, లక్షణ నిర్ధారణ'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్.సురేంద్ర బాబు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ నమ్రత చేసిన డాక్టరల్ పరిశోధనలో, సాధారణ పరిస్థితులలో ప్రమాదకర వాయువులను, ముఖ్యంగా అమ్మోనియాను గుర్తించడానికి ఒక వినూత్నమైన విధానాన్ని అందిస్తుందని తెలియజేశారు. పర్యావరణ భద్రత, ప్రజారోగ్యంపై దృష్టి సారిస్తూ, ఆమె తన పరిశోధనలో టైటానియండయాక్సైడ్(ఆూ2)ను లోహ–కర్బన చట్రాలు (మీఖీ), ఫోర్ఫిరిన్ ఆధారిత నిర్మాణాలతో అనుసంధానించి అధునాతన సెన్సింగ్ పదార్థాలను అభివృద్ధి

చేసినట్టు వివరించారు. ఈ నూతన మిశ్రమ పదార్థాలు సాంప్రదాయ పదార్థాలతో పోలిస్తే మెరుగైన సున్నితత్వం, ఎంపిక సామర్థ్యం, వేగవంతమైన ప్రతిస్పందన, దీర్ఘకాలిక స్థిరత్వాన్ని ప్రదర్శిస్తాయన్నారు. గది ఉష్ణోగ్రత వద్ద అమ్మోనియాను సమర్థవంతంగా గుర్తించడంలో జింక్–డోప్ చేసిన టైటానియం డయాక్సైడ్ / జింక్ ఆక్సైడ్ మిశ్రమం, పోర్ఫిరిన్ ఆధారిత హైబ్రిడ్ల యొక్క అద్భుతమైన పనితీరును ఈ అధ్యయనం ప్రస్ఫుటీకరించినట్టు తెలిపారు. ఇది వాస్తవ ప్రపంచ అనువర్తనాల కోసం తక్కువ ఖర్చుతో కూడిన, శక్తి సామర్థ్యం గల పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. డాక్టర్ నమ్రత పరిశోధన, పర్యవేక్షణ, పారిశ్రామిక భద్రత, ఆరోగ్య సంరక్షణ నిర్ధారణ వంటి రంగాలలో ఉపయోగపడే అవకాశం ఉన్న తదుపరి తరం గ్యాస్ సెన్సార్ టెక్నాలజీలకు గణనీయంగా దోహదపడుతుందని తెలిపారు. డాక్టర్ నమ్రత సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

10.వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచి మార్కులు సాధించిన విద్యార్థులను ఘనముగా సత్కరించిన

- శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు!

మన మహతి ప్రతినిధిభ్రమరాంబ తిరువూరు న్యూస్,మే. 9
తిరువూరు పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం నందు తిరువూరు మండల పరిధిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 500, పైగా మార్కులు సాధించిన 24,మంది విద్యార్థులను శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ,గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్య అనేది ప్రతి కుటుంబ అభివృద్ధికి,సమాజ పురోగతికి మూలాధారమని పేర్కొన్నారు. అలాగే ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి త్వరలో రూ.10,000/– చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని,లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగుపడటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని శాసనసభ్యులు వారు పేర్కొన్నారు. అలాగే మెగా డి ఎస్ సి ద్వారా భారీ సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం విద్యా వ్యవస్థకు ఎంతో మేలు చేసిందని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఇది కీలక నిర్ణయమని ఎమ్మెల్యే కొనియాడారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు,ఉపాధ్యాయ నియామకాలపై నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారిస్తూ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నారని శాసనసభ్యులు ప్రశంసించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో తిరువూరు నియోజకవర్గం విద్యారంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కలగర గ్రామంలో రోడ్డెక్కిన రైతన్నలు – దళారీ వ్యవస్థ నశించాలని రోడ్డుపై నినాదాలు

- ప్రభుత్వమే ధాన్యం కొనాలని రైతులు ధర్నా!
- ప్రైవేటు దళారులు కలగర గ్రామంలో ధాన్యము కొనుగోలు చేసిన లారీని ఆపివేసి రోడ్డు మీద ధర్నాకు దిగిన కలగర అన్నదాతలు!
- అధికారులు దళారులకు అమ్ముడుపోయారని రైతుల ఆగ్రహం!
- దళారులు చెప్పినట్టుగానే అధికారులు వింటున్నారు!
- కలగర రైతన్నల ఆగ్రహం!

మన మహతి ప్రతినిధిభ్రమరాంబ విస్సన్నపేట న్యూస్,మే.9
ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం కలగర గ్రమంలో రైతులు ఆందోళన ఆగ్రహం ప్రవేట్ దళారులు కలగల గ్రామం లో ధాన్యం కొనుగోలు చేసి లారీ లోడుతో వెళుతుండగా ధాన్యము లారీని ఆపివేసి రోడ్డుమీద ధర్నాకు దిగిన కలగర గ్రామ రైతులు కలగర గ్రామంలో 18 ఎకరాల్లో వరి పంట పండిస్తే ధాన్యము కొనడానికి నేటికీ ప్రభుత్వం రావడం లేదు ప్రభుత్వ అధికారులు వచ్చేవరకు రోడ్డు మీదే కూర్చుంటామని రైతులు ఆగ్రహంతః కార్యక్రమం లో రైతులు మాట్లాడుతూప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం లేదు మధ్యలో దళారులు తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారు అధికారులు మధ్యలో దళారులతో కుమ్మక్కు అయ్యి రైతులకు అన్యాయం జరుగుతుంది ఆర్.బి.కె,లో ధాన్యం కొనుగోలు చేయడం లేదు దళారులు చెప్పినట్టు ఆర్.బి.కె,ఉద్యోగులు నడుచుకుంటున్నారు
వాళ్లకు నచ్చిన వాళ్లకు నచ్చినట్టుగా కొంతమంది కీ 6కేజీ ల కటింగ్ 7,కేజీ లు 8,9 కేజీలు కటింగ్ చేస్తున్నారు
రేటు విషయంలో కొంతమంది కీ ఒకలాగా ఇంకొకరికి ఒకలాగా వ్యత్యాసం చూపుతున్నారు కొంతమంది వద్ద క్వింటా కు ధర 2100,కు ఇంకొంత మంది 1900,లు ఇంకొంతమంది 1800,లు ఇలా వ్యత్యాసం చూపిస్తూ దళారులు ఆధిపత్యాన్ని చలాయిస్తున్నారు. అధికారులు దళారులకు అమ్ముడుపోయారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా దళారులు చెప్పినట్టుగానే అధికారులు వింటున్నారని ఆవేదన చెందుతున్నారుతమ ధాన్యం కొనుగోలు చేయక చద

పట్టిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ రైతులు ఆవేదన రాష్ట్ర ప్రభుత్వం ఆలకించి ఈ లోకలో ఉన్నటువంటి దళారులకు సహకరిస్తున్నటువంటి అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేద సన్న కారు రైతులు వాపోతున్నారు.

కిన్నెరసాని గిరిజన క్రీడా పాఠశాలలో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన..

- ఏటిడిఓ చంద్రమోహన్

మన మహతి న్యూస్ పాల్వంచ గౌరవ ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ మరియు డిప్యూటీ డైరెక్టర్ జి అశోక్ ఆదేశానుసారం ప్రభుత్వ గిరిజన క్రీడా పాఠశాల కిన్నెరసాని యందు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలోని క్రీడాకారులకు క్రీడా దుస్తులు మరియు షూస్‌ను దమ్మపేట ఏటిడిఓ చంద్రమోహన్ అందజేశారు. ఏప్రిల్ 25వ తేదీ నుండి మే 9వ తేదీ వరకు 15 రోజుల పాటు జరుగుతున్న గేమ్స్ అండ్ స్పోర్ట్స్ వేసవి శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఏటిడిఓ సిహెచ్ చంద్రమోహన్, క్రీడల అధికారి బోల్లి గోపాలరావు సందర్శించి.. క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొంటున్న క్రీడాకారులకు క్రీడా దుస్తులు మరియు షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందు , ఏఎస్ఓ కొమరం వెంకటనారాయణ, ఎస్ నాగేశ్వరరావు, ఎన్ బాబురావు (పీఈటీ), డి అంజిబాబు (పీటీ), జి వాసు, జి ప్రసాద్, కోచ్ సందీప్ మండల్, కోచ్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ తాటి అనిత

మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి లక్ష్మీదేవిపల్లి గ్రామంలో లోతువాగు వద్ద ఉపాధి హామీ పథకం ద్వారా కొనసాగుతున్న పనులను గ్రామ సర్పంచ్ తాటి అనిత సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు హాజరైన కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పని ప్రదేశంలో ఏర్పాటు చేసిన టెంట్, చల్లని తాగునీటి సదుపాయాలపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కూలీలు ఎండ వేడికి ఇబ్బంది పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మెట్‌కు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నీరు నిలిచి ఇబ్బంది పడ్డ ప్రజలకు అండగా హమాలీ కాలనీ సర్పంచ్ ప్రేమేందర్

మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి నిన్న కురిసిన భారీ వర్షాల కారణంగా హమాలీ కాలనీ గుట్టపైకి వెళ్లే దారిలో నీరు నిలిచి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న హమాలీ కాలనీ సర్పంచ్ ప్రేమేందర్ వెంటనే స్పందించి స్థానిక యువతతో కలిసి యుద్ధప్రాతిపదికన మట్టిని తొలగించి దారిని చదును చేయించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించిన ఆయన, స్వయంగా పనిలో పాల్గొని సేవాభావాన్ని చాటుకున్నారు. సర్పంచ్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్

మన మహతి న్యూస్ కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సేవలాల్ బంజారా సంఘం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ, ఏజెన్సీ ఏరియాలో 1/70 యాక్ట్, పీసా చట్టాలకు విరుద్ధంగా లక్ష్మీదేవిపల్లి మండలంలో నిర్వహిస్తున్న శ్రీచైతన్య పాఠశాలలో నర్సరీ నుంచి టెన్త్ వరకు విద్యార్థులపై ర్యాంకుల పేరుతో ఒత్తిడి తెస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం బుక్స్, యూనిఫాంలను కూడా స్కూల్‌లోనే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఈ విషయమై మండల ఎంఈఓ, జిల్లా డీఈఓ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంటనే శ్రీచైతన్య పాఠశాల అనుమతులను రద్దు చేసి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్, రాష్ట్ర నాయకులు గుగులోతు బాలు నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్, జిల్లా కార్యదర్శి బోడ మంగ్యా నాయక్, రాష్ట్ర కార్యదర్శి బట్టు వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మేయర్ మూడ్ గణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బాలు నాయక్

మన మహతి న్యూస్ కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏటిఈసి (అలయన్స్ ఆఫ్ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ క్లబ్) అధ్యక్షులు, యంగ్ ఇండియన్ జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత బాలు నాయక్ కొత్తగూడెం కార్పొరేషన్ ప్రథమ మేయర్ మూడ్ గణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దేవకంచా మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ పట్టణంలోని రోడ్ల డివైడర్లలో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు బాలు నాయక్ చేస్తున్న సేవలను అభినందిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. అలాగే భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ చేసిన ఇంచార్జ్ ఏటిడిఓ రాధమ్మ

మన మహతి న్యూస్ ఇల్లందు

ఐటిడిఏ భద్రాచలం ఆధ్వర్యంలో కాచనపల్లి బాలికల మోడల్ క్రీడా పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో విద్యార్థినులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఇల్లందు ఇంచార్జ్ ఏటిడిఓ రాధమ్మ. ఆర్చరీ, అథ్లెటిక్స్, చెస్, కబడ్డీ, కోకో, వాలీబాల్ మరియు రెజ్లింగ్ (కుస్తీ) విభాగాల్లో 80 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా టీ షర్టులు, షార్ట్స్, షూస్, సాక్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏటిడిఓ ఇల్లందు రాధమ్మ, ఐటిడిఏ క్రీడల అధికారి బి. గోపాలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వెంకటేశ్వర్లు, వార్డెన్ జి. పాపయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు పి. సిరోమణి, ఏ. ఈశ్వర్, ఈ. హైమావతి, ఎం. వెంకటేశ్వర్లు, రవీందర్‌తో పాటు స్పోర్ట్స్ స్కూల్ కోచ్‌లు జి. మారెప్ప, జే. నాగరాజు, ఎం. ప్రియాంక తదితరులు పాల్గొన్నారు

పోరిక గోవింద నాయక్ కూతురు వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన బంజారా నాయకులు

ములుగు జిల్లా మే 8 న్యూస్

ములుగు కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగిన పోరిక గోవింద్ నాయక్ మాజీ గ్రంథాలయ చైర్మన్ కూతురు వివాహ మహోత్సవానికి హాజరై శుభాకాంక్షలు అందజేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా బంజారా నాయకులు, హన్మకొండ గోపాల్పూర్ మాజీ సర్పంచ్ పాపావత్ విజయ రామెల్ నా యక్, ఎల్ జె సి మరియు ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ నాయకులు జాటోత్ కిషన్ నాయక్ పాప ధరమ్ సింగ్,ధర్మానాయక్, బానోత్ కృష్ణా నాయక్, భుక్యా శ్రావణ్ నాయక్, అజ్మీర పర్తి నాయక్, పాడియా శివరాంనాయక్,గోపాల్పూర్ మాజీ ఎంపీటీసీ దూలం నీరజ రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

రైతులకు అండగా నిలిచిన తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు

- దళారుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని!
- అధికారులను నిలదీసిన శాసనసభ్యులు కొలకపూడి!
- రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోను!
- అధికార పదవుల్లో ఉండి దళారులకు సహకరించేవారు!
- ఉద్యోగాలు వదిలి రాజకీయాల్లోకి వెళ్లాలి!
- అధికారులను హెచ్చరించిన శాసనసభ్యులు కొలికపూడి!

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విస్సన్నపేట న్యూస్,మే.9

విస్సన్నపేట మండలం కలగర గ్రామపంచాయతీలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని,దళారుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని అధికారులను గట్టిగా నిలదీసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గత 15.రోజులుగా రైతులకు గన్ని సంచులు అందించకపోవడం, ధాన్యం తరలించేందుకు లారీలు పంపకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో స్వయంగా వెళ్లి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు వెళ్తూ ధాన్యం రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ చెప్తున్నా సంబధిత శాఖ అధికారులు మాత్రం ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వ నిబంధనలను తూట్లు పొడుస్తున్నారు అని శాసనసభ్యులు వారు పేర్కొన్నారు.గ్రామ రైతులకు భరోసా కల్పించారుప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సంచులు, లారీలు మరియు అవసరమైన సదుపాయాలను అందుబాటులో ఉంచినా,కొంతమంది అధికారులు మరియు నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాటిని పక్కదారి పట్టించి దళారులకు మేలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులు రాత్రింబవళ్లు కష్టపడి పండించిన ధాన్యానికి సరైన ధర రావాలంటే మధ్యవర్తుల ఆటలు ఆగాలని,చిన్న మరియు మధ్య తరగతి రైతులను ఇబ్బంది పెట్టే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. రైతుల కన్నీళ్లపై రాజకీయాలు చేసే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.రైతుల సమస్యలను కేవలం వినడమే కాకుండా స్వయంగా రంగంలోకి దిగి అధికారులను ప్రశ్నిస్తూ,రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తుంటే,కొంతమంది అధికారుల నిర్లక్ష్యం మరియు నాయకుల ఒత్తిళ్ల వల్లప్రభుత్వానికి,పార్టీకి చెడ్డ పేరు వస్తోందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోను రైతుల చెమటకు విలువ రావాలి అధికార పదవుల్లో ఉండి దళారులకు సహకరించే వారు ఉద్యోగాలు వదిలి రాజకీయాల్లోకి వెళ్లాలి అంటూ అధికారులను గట్టిగా హెచ్చరించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ,తమ కష్టసమయంలో అండగా నిలబడి ధైర్యం చెప్పి రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అనే నమ్మకంతో రైతుల కోసం నిరంతరం కృషి చేస్తున్న శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల పక్షాన నిలబడి న్యాయం కోసం పోరాడుతున్న నాయకుడు తమకు దొరకడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్య కర్తలు ,గ్రామ పెద్దలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళా సంఘాల స్వయం ఉపాధికి రోలింగ్ అండ్ పాలిషింగ్ సెంటర్ ప్రారంభం

- మహిళలకు ఉపాధి, ఆర్థికాభివృద్ధికి మరో అడుగు

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ సర్కిల్ నాగారం మే 8 ఘట్‌కేసర్ సర్కిల్-06 పరిధిలోని నాగారం డివిజన్-05లో గల ఎస్ ఎల్ ఎఫ్ -07 వద్ద ఏర్పాటు చేసిన రోలింగ్ మరియు పాలిషింగ్ సెంటర్‌ను డిప్యూటీ కమిషనర్ శ్రీమతి ఏ. వాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ కె. సురేష్ పాల్గొన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు మరియు మహిళలకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా మహిళా సంఘ సభ్యులు ఉపాధి అవకాశాలు పొందడంతో పాటు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ముదిరాజుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన.ముదిరాజ్ సంఘం నేతలు.

మన. మహతి న్యూస్. ప్రతినిధి.డా.బీఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సోసైటీస్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, డీసీసీ అధ్యక్షులు సంజీవ ముదిరాజ్, రోహిత్ ముదిరాజ్, పిట్ల మోహన్ ముదిరాజ్, బీసీ జర్నలిస్టుల ఫోరం నేత బలరాం ముదిరాజ్, పుట్టి రాజు ముదిరాజ్, బండారు మోహన్ ముదిరాజ్, ఓయూ జేఏసీ నేత సంతోష్ ముదిరాజ్, ఆగం పాండు ముదిరాజ్ తదితరులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి.ని మర్యాదపూర్వకంగా కలిశారు.ముదిరాజులకు సంబంధించిన పలు సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ముదిరాజ్ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.కులగణన నివేదిక ప్రభుత్వ వెల్లడించిన నేపథ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముదిరాజులను బీసీ-డీ నుంచి ఏ కు మార్చాలని ముఖ్యమంత్రిని ముదిరాజ్ సంఘం నేతలు కోరారు. అందుకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి బీసీ డీ నుంచి ఏకు మార్చేందుకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముదిరాజుల సమస్యలపై బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరిలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సరైన నిర్ణయం తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. కోర్టుల ద్వారా ఎలాంటి అడ్డంకులు రాకుండా నిర్ణయం ఉండాలని సూచించారు. అదేవిధంగా కోకపేటలో ముదిరాజ్ భవనానికి సంబంధించిన నిధుల కేటాయింపులపై కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వినతిపత్రం ఇచ్చారు. ముదిరాజ్ భవన్ కు సంబంధించి నిధులు, ట్రస్ట్ ఏర్పాటు వంటి అంశాలపై కూడా అధికారులు ముదిరాజ్ సంఘాల నేతల అభిప్రాయాలను తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు.ముదిరాజ్ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి వాకిటి శ్రీహరి, బొర్ర జ్ఞానేశ్వర్, ముదిరాజ్ సంఘం నేతలు ప్రత్యేక ధన్యవాదాములు తెలిపారు. ముదిరాజులమంతా ఐక్యమై సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. కులగణనలో ముదిరాజ్ జనాభా అధికంగా ఉందని వెల్లడించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి ముదిరాజులు రుణపడి ఉంటారని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రభుత్వం వెల్లడించిన నివేదిక ఆధారంగా ముదిరాజుల అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి స్పష్టం చేశారు.ముదిరాజుల సమస్యల పరిష్కారం కోసం కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఈటెల రాజేందర్ ముదిరాజ్, బండ ప్రకాశ్ ముదిరాజ్, బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నీలం మధు ముదిరాజ్ లు ఐక్యంగా ముందుకు సాగుతామని మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. అందరం కలిసి మరోసారి ముఖ్యమంత్రిని కలిసి ముదిరాజ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు.

లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకు పోరాటం కొనసాగుతుంది : సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్

మన మహతి న్యూస్ కొత్తగూడెం

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మేడే వారోత్సవాల ముగింపు సభ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో సీఐటీయూ పట్టణ కన్వీనర్ భూక్య రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ మాట్లాడుతూ, కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల ద్వారా దెబ్బతీస్తోందని విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడి హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.కేరళలో వామపక్ష ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమలు చేయబోమని స్పష్టం చేసిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పని గంటల పెంపుకు అనుకూలంగా వ్యవహరిస్తోందని అన్నారు. మత ఘర్షణలు సృష్టిస్తూ ప్రజలను విభజించే విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడే స్ఫూర్తితో మరో ఉద్యమాన్ని నిర్మించి పోరాటాలను ఉధృతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.మేడే వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలకు రిటైర్డ్ జనరల్ మేనేజర్ మేకల కనకయ్య బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మ చారి,భూక్య రమేష్, లిక్కి బాలరాజు,అంబాల దుర్గమ్మ, కూరపాటి శైలజ,నందిపాటి రమేష్,జునమాల నాగేష్,రఫీ, శ్రీనివాస్,పాషా,మనీలా, శారద,ఎన్ ఎస్ రాజు, గుగులోత్ సక్రాం పాల్గొన్నారు.

కృష్ణ బోర్డర్ చెక్పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ.చేసిన.మక్తల్ సీఐ రామ్ లాల్

మన మహతి న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్

నియోజకవర్గం కృష్ణ చెక్ పోస్ట్.. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి, నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలి. వరి ధాన్యం, గోవుల అక్రమ రవాణాలను అరికట్టాలి.రబి సీజన్ లో వరి కొనుగోళ్ల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు అక్రమంగా ధాన్యం రాకుండా నిరోధించేందుకు, అలాగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు బోర్డర్ చెక్పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు.కర్ణాటక, నారాయణపేట బోర్డర్ లోని కృష్ణ బోర్డర్ చెక్పోస్టును సీఐ రామ్ లాల్, కృష్ణ ఎస్ఐ నవీద్ తనిఖీ చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను, సిబ్బందిని పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనాల పూర్తి వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైతే వీడియో రికార్డింగ్తో తనిఖీలు కొనసాగించాలని సూచించారు.అదేవిధంగా సరిహద్దు మార్గాలన్నింటిపై నిరంతర నిఘా ఉంచి, గ్రామీణ మార్గాలు సహా అన్ని ప్రవేశ దారుల్లో తనిఖీలు కట్టుదిట్టం చేయాలని తెలిపారు. అక్రమంగా వరి ధాన్యం రాకుండా, పశువుల అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు.ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున్న తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. సీఐ తో పాటు కృష్ణ ఎస్సై నవీద్ ఉన్నారు.

గంగ కత్వ కాలువ ఆధునీకరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్.

- జగ్గారెడ్డి చొరవతో రూ.42 కోట్లకు ఆమోదం.

సంగారెడ్డి, మే 08,మన మహతి న్యూస్

:సదాశివపేట మండలం సూరారం గ్రామం నుంచి ప్రారంభమయ్యే నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జగ్గారెడ్డి ప్రత్యేక చొరవతో రూ.42 కోట్ల నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ పనులు పూర్తయితే సుమారు 3000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనున్నది.దశాబ్దాలుగా మరమ్మత్తులకు నోచుకోని గంగ కత్వ కాలువ ఆధునీకరణ కోసం ఇటీవల జగ్గారెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులు రూపొందించిన ప్రతిపాదనలకు ప్రభుత్వం తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ నేపథ్యంలో జగ్గారెడ్డి సెక్రటేరియట్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులతో సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు. కాలువకు లైనింగ్ పనులు, కొత్త బ్రిడ్జిల నిర్మాణం, పాత వంతెనల మరమ్మత్తులు, తూముల రిపేర్లు చేపట్టనున్నారు.సూరారం నుంచి మాచిరెడ్డిపల్లి వరకు సుమారు 15 కిలోమీటర్ల పొడవున విస్తరించిన ఈ కాలువకు 33 చెరువుల నుంచి ఫీడర్ చానళ్లు ఉన్నాయి. ఆధునీకరణతో రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.త్వరలో సంగారెడ్డి పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గంగ కత్వ కాలువ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన నిర్వహి ంచేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని జగ్గారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి పాల్గొననున్నారు

చీకటికి వెలుగునీడ

పొద్దున్నే ఆరింటికి గంట మోగింది.'ఎవరా!?' అని తలుపు తెరిస్తే.. పక్కింటి శమన్. "మా



మేనల్లుణ్ని హాస్పిటల్లో చేర్చారు. ఉన్నపళంగా పాతికవేలు కావాలని ఇప్పుడే చెల్లి నుంచి ఫోను. నా దగ్గరో పదివేలున్నాయి. మీరేమైనా సర్దితే, రేపిచ్చేస్తాను" అన్నాడు శమన్. బలహీన వర్గాలకని ఓ ప్రముఖ గృహనిర్మాణ సంస్థ కట్టిన చౌకఇళ్ల కాలనీ మాది. సుమారు వెయ్యి విడి ఇళ్లున్న మా కాలనీలో ఎవరింట్లోనూ చిల్లర ఖర్చులకి పేటీఎమ్ముల్లో ఉంచేదే రెండువేలు దాటదు. గతంలో నా అవసరాలకి రెండుమూడుసార్లు వెయ్యో రెండువేలూ సర్దాడు శమన్. ఉన్నంతలో ఒకరికి సాయపడ్డమే కానీ, ఎవరిముందూ చేయిచాచడని ఆయనకి పేరు. నన్నడగడం ఇదే మొదటిసారేమో, ఫోన్ చేస్తే సరిపోయేదానికి స్వయంగా వచ్చి అడిగాడు.

ఉంటే తక్షణం ఇచ్చేవాణ్నే! కానీ లేదు. ఫోన్లో అడిగితే లేదనడం సులభం. కానీ, చెట్టంత పెద్దమనిషి ఎదుట నిలబడి అడిగితే లేదనలేక, పది నిముషాలు టైమడిగి పంపేశాను.ఉన్నపళంగా యాభై వేలదాకా రాబట్టే పరపతి నాకుంది. ఎటొచ్చీ ఎవర్నడగాలా!? అన్నది తేల్చుకోలేక, ఆలోచిస్తుంటే.. అంతలో వంశీ నుంచి ఫోను.వంశీ.. నా భార్య సుశీలకి కజిన్. నేనంటే ఇష్టం. వృత్తికి ఫ్రీలాన్స్ జర్నలిస్టు. ఇళ్లు, స్థలాలు అమ్మడం కొనడం.. హాబీ కమ్ వ్యాపారం. చేతిలో ఎప్పుడూ డబ్బాడుతూ ఉంటుంది. కానీ సుశీల మాత్రం.. 'పైకి కనబడ్డు కానీ, వాడికి బాగా పొగరు. అడగనన్నాళ్లే వాడికి మనమంటే విలువ. ఒక్కసారి అడిగామా.. చులకనైపోతాం' అని నన్నడగనివ్వదు.వంశీకి పొగరంటే నేన్నమ్మను. కానీ ఇలాంటి విషయాల్లో భార్య మాట కాదనకూడదని ఇంతవరకూ నేను అతని ముందు చేయి చాచలేదు.ఈసారి మాత్రం.. నా కోసం కాదు కాబట్టి అడగొచ్చులే అనుకుంటూ ఫోన్ తీశాను.నేనేదో అనేలోగా.."మీ కాలనీలో శమన్ అంట. నీకు తెలుసా?" అన్నాడు వంశీ.నేను ఆశ్చర్యపోయి.."అరే! ఆయనది మా పక్కిల్లే! ఇప్పుడే పదిహేనువేలు అప్పడిగాడు. ఎప్పుడూ అడగనివాడు అడిగేడని లేదనలేక పోయాను. కానీ, రెడీగా అంతడబ్బు లేక, నిన్నడుగుదామా!? అనుకుంటున్నా! ఇంతలో నువ్వే ఫోన్ చేశావ్. పైగా ఆయన గురించే అడిగావ్" అన్నాను."ఆయనకి డబ్బవరసమై అప్పడిగేడా! అదీ మరీ పదిహేనువేలు. తమాషాగా ఉందే!" అని ఆశ్చర్యపోయి.. ఏమనుకున్నాడో, ముందు పదిహేనువేలు నాకు పేటీఎం చేసేశాడు వంశీ.

"ముందాయనకు డబ్బు బదిలీ చెయ్యి. తర్వాత నా గురించి చెప్పు. నేనోసారి ఆయన్ని స్వయంగా కలుసుకోవాలి. ఇవాళే వీలౌతుందేమో అడుగు. సరేనంటే నాకు ఫోన్ చెయ్యి" అన్నాడు.అప్పుడు నా మదినిండా ఎన్నో ప్రశ్నలు: వంశీకి శమన్ ఎలా తెలుసు? శమన్ కోసం అనగానే వెంటనే డబ్బెందుకిచ్చాడు? శమన్‌ని కలవాలని ఎందుకంత ఆత్రపడుతున్నాడు? వంశీకి పొగరెక్కువంది సుశీల. కానీ, అడగ్గానే రక్కున డబ్బిచ్చాడు. అది నామీద గౌరవంతోనే ఐతే.. అతనిపై సుశీలకున్న అభిప్రాయం తప్పేగా! ఈ ఆలోచనలన్నీ పక్కనెట్టి వెంటనే శమన్ నంబరుకి డబ్బు పంపించాను. ఆ విషయం ఫోన్ చేసి చెబుదామనుకునేలోగా వెంటనే ఆయన్నుంచి థాంక్స్ చెబ్తూ ఫోను.

నేను వంశీ విషయం చెప్పాను."ఇప్పుడు మేం బయటికెడుతున్నాం. వచ్చేసరికి ఒంటిగంట అవుతుంది. ఆ తర్వాత ఆయన తన వీలును బట్టి నన్ను కలుసుకోవచ్చు" అన్నాడు శమన్.వంశీకి విషయం చెబ్తే.."ఐతే మా సుశీలకి చెప్పు. కాసేపట్లో మీ ఇంటికొస్తున్నా. అక్కడే భోజనం. శమన్‌ని కలిశాకే నేను తిరిగివెళ్లేది! అంతవరకూ నన్ను చూసుకునే బాధ్యత మా సుశీలదే" అన్నాడతను.అది చెప్పగానే సుశీల మురిసిపోతూ.."చిన్నప్పట్నించీ వాడికి నేనంటే ప్రత్యేకమైన ఇష్టం. తనకి పొగరే కానీ, నా దగ్గరెప్పుడూ పిల్లిపిల్లే! అలాగని భయమూ లేదు. ఎఎఆయన గురించే అడిగావ్" ఆశ్చర్యపోయి.. ఏమనుకున్నాడో, ముందు పదిహేనువేలు నాకు పేటీఎం చేసేశాడు వంశీ.

"ముందాయనకు డబ్బు బదిలీ చెయ్యి. తర్వాత నా గురించి చెప్పు. నేనోసారి ఆయన్ని స్వయంగా కలుసుకోవాలి. ఇవాళే వీలౌతుందేమో అడుగు. సరేనంటే నాకు ఫోన్ చెయ్యి" అన్నాడు.అప్పుడు నా మదినిండా ఎన్నో ప్రశ్నలు: వంశీకి శమన్ ఎలా తెలుసు ప్పుడూ ఇదేచొరవ, చనువు!" అంది.'ఆడవాళ్లు అల్ప సంతోషులే కాదు.. సేవలడిగితే అదే అనుగ్రహమనుకునే విచిత్రమనస్కులు' అనుకున్నా.వంశీ పదకొండింటికి వచ్చాడు. వస్తూనే శమన్ ఇల్లు చూపించమన్నాడు.

రెండు పడకగదులున్నా.. మావి చిన్న ఇండ్లు. ఇంటిచుట్టూ చిన్న పెరడు. అందులో ఒకటి రెండు చెట్లు, కొద్దిగా పూలమొక్కలు, పాదులు."అంతటివాడు ఇంత సామాన్యంగా ఎందుకుంటున్నాడు?" అని ఆశ్చర్యపడ్డాడు వంశీ.మా ఇల్లు సామాన్యమన్నందుకు మనసు చురుక్కుమనాలి. కానీ, శమన్‌ని అంతటివాడని వంశీ అంతటివాడు అన్నందుకు కలిగిన ఆశ్చర్యంలో ఆ చురుక్కు గుటుక్కుమంది."అంతటివాడంటే ఎంతటివాడేంటి?" అడిగాను వంశీని కుతూహలంగా."అది తెలియాలంటే మూడు కథలు వినాలి. మీ ఇంటికెళ్లేక చెబ్తా" అన్నాడు వంశీ.

మొదటి కథ :రామనాథానికి క్యాన్సర్ మొదటి దశలోనే తెలిసింది. చికిత్సకి వెంటనే నాలుగులక్షలు కావాలి. అశ్రద్ధ చేస్తే తొండ ముదిరి ఊసరవెల్లి అవుతుంది.

రామనాథం ఆటోవాలా. ఆదాయం నెలకో పాతికవేలు. భార్య, ఇద్దరు పిల్లలతో అద్దింట్లోనే ఐనా.. తృప్తిగా జీవితం గడిపేస్తున్నాడు. నాలుగులక్షలంటే అతనికి అందని ద్రాక్ష. అలాగని ఉపేక్షిస్తే, జీవితం పులుపెక్కి బూజుపట్టేస్తుంది.అప్పుడతణ్ని ఆదుకున్నది మనోహర్ అనే చిన్న దుకాణదారు.

నెలకి రెండుమూడు లక్షల అదాయమున్న మనోహర్.. రామనాథం చికిత్సకి నాలుగు లక్షలూ నిరాపేక్షతో అందించాడు. రామనాథం జీవితం బూజు పట్టకుండా తప్పించుకుంది.ఇలాంటి కథల్ని సేకరించి.. ఆసక్తికరంగా, ప్రయోజనకరంగా ప్రదర్శించడం వంశీకి మామూలు. ఓసారి రామనాథం ఆటో ఎక్కినప్పుడు వంశీకి మనోహర్ గురించి తెలిసింది.అతను మనోహర్‌ని కలుసుకుని.."మీవంటి పరోపకారులు అజ్ఞాతంగా ఉండిపోకూడదు. ఇలాంటి నిజ జీవిత గాథలు ఎందరికో స్ఫూర్తిదాయకమై మరెందరిలోనో సేవాదృక్పథాన్ని ప్రేరేపిస్తాయి" అని అతని జీవిత వివరాలు అడిగాడు."నాకు అజ్ఞాతంగా సమాజసేవ చేసేంతటి ఉదారస్వభావం లేదు. నాలుగు లక్షలు నిరాపేక్షగా ఇచ్చేంత స్తోమతా లేదు. స్తోమతొచ్చినా.. నాలుగు వేలు కూడా ఇవ్వడానికి మనస్కరించని తత్వం నాది. అజ్ఞాతంగా సమాజ సేవ చెయ్యాలనుకునే ఓ అపూర్వ వ్యక్తికి బినామీని నేను. ఆయనిచ్చిన డబ్బుని నాదని చెప్పుకొంటూ సాయపడతాను. రామనాథం చికిత్సకి నేనే కారణమని ప్రచారం చేసుకోవడం వంచన అవుతుంది. నేను స్వార్థపరుణ్ని కావచ్చుకానీ వంచకుణ్ని కాలేను. కాబట్టి నా గురించి ప్రచారమొద్దు. చేస్తే నేనిప్పుడు బినామీగా చేసే సత్కార్యాలు కూడా ఆగిపోతాయి" అన్నాడు మనోహర్.రెండో కథ :సుమతికి తల్లిదండ్రుల్లేరు. మేనమామ వద్ద పెరిగింది. వయసొచ్చేసరికి పెంచిన మేనమామ నుంచే ఆమెకి లరామనాథం ఆటోవాలా. ఆదాయం నెలకో పాతికవేలు. భార్య, ఇద్దరు పిల్లలతో అద్దింట్లోనే ఐనా.. తృప్తిగా జీవితం గడిపేస్తున్నాడు. నాలుగులక్షలంటే అతనికి అందని ద్రాక్ష. అలాగని ఉపేక్షిస్తే, జీవితం పులుపెక్కి బూజుపట్టేస్తుంది.అప్పుడతణ్ని ఆదుకున్నది మనోహర్ అనే చిన్న దుకాణదారు.

నెలకి రెండుమూడు లక్షల అదాయమున్న మనోహర్.. రామనాథం చికిత్సకి నాలుగు లక్షలూ నిరాపేక్షతో అందించాడు. రామనాథం జీవితం బూజు పట్టకుండా తప్పించుకుంది.ఇలాంటి కథల్ని సేకరించి.. ఆసక్తికరంగా, ప్రయోజనకరంగా ప్రదర్శించడం వంశీకి మామూలు. ఓసారి రామనాథం ఆటో ఎక్కినప్పుడు వంశీకి మనోహర్ గురించి తెలిసింది.అతను మనోహర్‌ని కలుసుకుని.."మీవంటి పరోపకారులు అజ్ఞాతంగా ఉండిపోకూడదు. ఇలాంటి నిజ జీవిత గాథలు ఎందరికో స్ఫూర్తిదాయకమై మరెందరిలోనో సేవాదృక్పథాన్ని ప్రేరేపిస్తాయి" అని అతని జీవిత వివరాలు అడిగాడు."నాకు అజ్ఞాతంగా సమాజసేవ చేసేంతటి ఉదారస్వభావం లేదు. నాలుగు లక్షలు నిరాపేక్షగా ఇచ్చేంత స్తోమతా లేదు. స్తోమతొచ్చినా.. నాలుగు వైంగిక వేధింపులు మొదలయ్యాయి.ప్రతిఘటించింది. పోలీసులకి ఫిర్యాదు చేస్తానంది. మేనమామ మండిపడ్డాడు. పోలీసులతో కుమ్మక్కయి సుమతిని వ్యభిచార గృహానికి అమ్మేశాడు. వాళ్ల పొరుగింట్లో ఉండే చంద్ర అనే యువకుడికి సుమతి అంటే ఇష్టం. ఆమె అవస్థలు అతనికి కొంత తెలుసు. ఉన్నట్లుండి ఆమె మాయమైతే.. ఆమెనె ఎలాగైనా రక్షించాలనుకున్నాడు. ఈ వ్యవహారంలో కిందిస్థాయి పోలీసుల జోక్యంకూడా ఉంది కాబట్టి, ప్రయత్నాలు పైస్థాయిలో మొదలెట్టాడు. అలా అతనికి జయరాజు అనే పోలీసు ఉన్నతాధికారి పరిచయమయ్యాడు.జయరాజు చట్టాన్ని గౌరవిస్తూ, విలువల్ని పాటించే ఉత్తముడు. ఆయన పూనికతో సుమతికి వ్యభిచార గృహం నుంచి విముక్తి లభించడమే కాదు, పునరావాస భాగ్యమూ కలిగింది.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com